నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 సంచిక: 439 | మంగళవారం, 13 ఆగస్టు 2024 | పేజీలు - 6 | వెల : 3/-

C2 తెలంగాణ
వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక...
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న వాస్తవ తెలంగాణ
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.
call:8499902850
www.vasthavatelangana.com
vasthavatelangana@gmail.com
అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత

## తెలంగాణకు భారీ వర్ష సూచన.



వాస్తవ తెలంగాణ న్యూస్ :గత నాలుగైదు రోజులుగా శాంతించిన వరుణుడు మళ్లీ ప్రతాపం చూపించనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణకు భారీ వర్ష సూచన చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం రాష్ట్రంలో కనిపిస్తోంది. ఈ ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో బుధవారం నుంచి 3 రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని ఆరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. వర్షాల నేపథ్యంలో ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ రోజు ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమై మబ్బులు కుమ్ముకుంది. అక్కడక్కడ చిరుజిల్లులు కురుస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటు, ఏపీలో ఈ ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈరోజు అల్లూరి సీతారామరాజు, విజయనగరం, బాపట్ల, కృష్ణా, పార్వతీపురం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

## 16న హైదరాబాద్‌కు ఉప రాష్ట్రపతి..

### ఏర్పాట్లపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష



హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : ఈ నెల 16వ తేదీన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను సీఎస్ ఆదేశించారు. ఉప రాష్ట్రపతి ప్రయాణించే దారుల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖకు సీఎస్ సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీజీఎస్పీడీసీఎల్ ఎండీని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, ఐ అండ్ పీఆర్ శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే టాప్ ఇంజినీరింగ్ కాలేజీగా ఐఐటీ మద్రాస్..!




వాస్తవ తెలంగాణ న్యూస్ : దేశంలోనే టాప్ ఇంజినీరింగ్ కాలేజీగా ఐఐటీ మద్రాస్ నిలిచింది. దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 9వ ఎడిషన్ వివరాలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారం ప్రకటించారు. ఈ ర్యాంకింగ్స్‌ను వివిధ ప్రమాణాల ఆధారంగా దేశంలోని ఉన్నత విద్యాసంస్థలను మూల్యాంకనం చేసి.. ర్యాంక్స్‌ను ఇస్తుంది. ఐఐటీ మద్రాస్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్-2024లో అగ్రస్థానంలో నిలిచింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు ర్యాంకింగ్ 2024 రీసెర్చ్ విభాగంలో రెండోస్థానంలో నిలిచింది. ఎప్పటిలాగే ఐఐటీలు ర్యాంకింగ్స్‌లో ఇంజినీరింగ్ విభాగంలో టాప్ ప్లేస్‌లో నిలిచాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకింగ్స్‌ను కేంద్రమంత్రి విడుదల చేశారు. ఈ ఏడాది మెడికల్ విభాగంలో ఢిల్లీ ఎయిమ్స్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది కళాశాల విభాగంలో హిందూ కళాశాల అగ్రస్థానంలో నిలిచింది. మేనేజ్‌మెంట్ విభాగంలో ఐఐఎం అహ్మదాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ఐఐఎస్‌సీ బెంగళూరు ఉత్తమ విశ్వవిద్యాలయంగా, ఐఐటీ మ్రదాస్ ఉత్తమ ఇంజినీరింగ్ విద్యాసంస్థగా ఎంపికైంది.

## అణువిద్యుత్తు కేంద్రంపై ఉక్రెయిన్ దాడి!



క్రెయిన్ యుద్ధంలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. తమ నియంత్రణలోని జపోరిజియా అణువిద్యుత్తు కేంద్రంపై ఉక్రెయిన్ దాడి చేసిందని రష్యా ఆరోపించింది. కేంద్రంలోని కూలింగ్ వ్యవస్థ ఉన్న ప్రాంతంలో ఉక్రెయిన్ మానవరహిత వైమానిక వాహనం(యూఏవీ) ఆదివారం రాత్రి దాడి చేయడంతో విదేశాంగ శాఖ తెలిపింది. ఈ దాడికి పాల్పడి ఘోరమైన తప్పు చేసిన వారి పేరును ప్రకటించాల్సిందిగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ(ఐఏఈఏ)ను రష్యా పట్టుబట్టనున్నట్టు పేర్కొన్నది. కాగా, పలు పేలుళ్ల తర్వాత అణువిద్యుత్తు కేంద్రంలోని వాయవ్య ప్రాంతం నుంచి దట్టమైన పొగ రావడం తమ సైతం ధృవీకరించింది. కాగా, ప్రస్తుతం ఈ కేంద్రంలోని ఆరు యూనిట్లు మూసేసి ఉన్నందున పెను ప్రమాదం తప్పిందని ఈ కేంద్రం కమ్యూనికేషన్స్ డైరెక్టర్ యెవ్జెనియా యషిన తెలిపారు. కాగా, ఉక్రెయిన్‌ను బ్లాక్‌మెయిల్ చేయడానికి రష్యానే ఈ దాడి ఉద్దేశపూర్వకంగా చేసుకుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు.

## రైతులకు గుడ్ న్యూస్..

### ఇకపై ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే..



వాస్తవ తెలంగాణ న్యూస్ :రైతన్నకు పెద్దపీట వేస్తూ ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. రైతుకి ఎలాంటి నష్టం జరగకుండా అండగా ఉండేందుకు అవసరమైన నిర్ణయాలను తీసుకుంటుంది. అన్నదాతకు ఆర్థిక కష్టాలు లేకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిలబడేందుకు భరోసా కల్పిస్తుంది. అందులో భాగంగానే ఇకపై ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు వేయనున్నారు. రైతులు పడిన కష్టాలు మళ్ళీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోనున్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు ధాన్యం అమ్మిన 48 గంటల్లోపు సొమ్ము ఖాతాల్లో పడే ఏర్పాటు చేస్తున్నారు. పంటల బీమా ప్రీమియం కూడా ఇకపై ప్రభుత్వమే చెల్లించేందుకు సిద్ధం అవుతుంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను విడుదల చేశారు. రూ. 1674 కోట్లలో ధాన్యం కొనుగోలు బకాయిలలో కూటమి ప్రభుత్వం వచ్చాక.. రూ. వెయ్యి కోట్ల నిధులు విడుదల చేయగా.. మిగిలిన రూ. 674 కోట్లను పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ ఇవాళ విడుదల చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రైతులకు రూ. 472 కోట్లు ఒకేసారి రైతుల ఖాతాల్లో వేసే ఏర్పాటు చేశారు. ధాన్యాన్ని అమ్ముకున్నా చేతికి డబ్బు రావాలంటే రైతులకు అవస్థలు తప్పట్లేదు. నిబంధనలకు లోబడి రైతులు ధాన్యం అమ్ముకున్నా.. ప్రతి అడుగులో అక్రమాలుతో రైతు కడుపుకు కోత తప్పలేదు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల వల్ల ఇప్పటికే భారీ నష్టం వచ్చింది. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని రైతులు గగ్గోలు పెట్టినా.. పట్టించుకునే వారే ఎవరు ఉండరు. మిల్లర్ వద్దకు ధాన్యాన్ని తరలిస్తే రెండు రోజుల తర్వాత రమ్మనడం, స్లిప్పు తీసుకువెళ్తే తమ శాతం తేడా ఉందని చెప్పడం.. రైతుల నుంచి డబ్బు వసూలు చేస్తూ మరింత హింసించేవారు. వీటన్నిటికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టనుంది. కౌలు రైతులకు సైతం గౌరవం దక్కే ఏర్పాటు చేస్తామంటూ హామీ ఇస్తుంది. అందులో భాగంగానే పండించిన పంటకు సకాలంలో చెల్లింపులు చేయాలన్న ఆలోచనను తెరపైకి తెచ్చింది. రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయ కేంద్రాలుగా మార్చి ఈ పంట ద్వారా సీసీఐసీ కార్డులు ఇచ్చే ఏర్పాటు చేసి కౌలు రైతులందర్నీ ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రజల్లో ఇప్పటికీ 62 శాతం ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారు. రైతు సహాయక కేంద్రాలకు వెళ్తే సంతృప్తి కలిగే విధంగా వ్యవస్థలో మార్పులు తీసుకుని రావాల్సిన అవసరం కూడా ఉంది. గోతాలు, ధాన్యం రవాణా విషయంలో రైతులకు అండగా నిలవడంతో పాటు వ్యవసాయ పరికరాల కోసం రైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## టీటీడీకి 21 కోట్ల విరాళం



తిరుపతి, వాస్తవ తెలంగాణ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానానికి పంజాబ్ పారిశ్రామికవేత్త రాజిందర్ గుప్తా భారీ విరాళం ఇచ్చారు. టీటీడీ ఆదివారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ప్రాణాంతక వ్యాధులతో బాధపడే పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించే ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు ఆయన రూ. 21 కోట్లు విరాళం ఇచ్చారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి చెక్కును అందజేశారు. టీటీడీ నిర్వహిస్తున్న దవాఖానలు, ప్రసూతి దవాఖానల్లో ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ పథకం అందుబాటులో ఉంది.

# ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్స్ అధ్యక్షులుగా సుమన్ రావు ఎన్నిక

## - సుమన్ రావు ను సత్కరించిన కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకటరావు





రామంతాపూర్, ఆగస్టు 12 ( వాస్తవ తెలంగాణ ):రామంతపూర్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్స్ లో జరిగిన అధ్యక్ష పదవి ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్.సుమన్ రావు 105 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎస్ ఎన్ ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుమన్ రావు ను హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు లు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ సుమన్ రావు చేసిన సేవలే ఆయనను అధ్యక్షుడిగా గెలిపించాలని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ సుమన్ రావు మాట్లాడుతూ ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా గెలిపించిన ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్ వాసులకు సుమన్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్



మల్లాపూర్, ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ):బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి మల్లాపూర్, మీర్ పేట్ లలో శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో, మల్లికార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో , యాదవ్ స్ట్రీట్ లో,మీర్పేట్ చాణిక్యపురి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు ఉత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా శాంతి యూత్ క్లబ్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, చాణక్యపురి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.

# జలమయమైన ఉప్పల్ లోని వెంకటేశ్వర కాలనీ





**-సహాయక చర్యలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈ. ఈ.నాగేందర్ సహాయక బృందాలు**

**ఉప్పల్, ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ):** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం అవినీతి వేరసి నాలాల పూడికతీత పనులు సక్రమంగా జరగకపోవడం వల్లే సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఉప్పల్ వెంకటేశ్వర టెంపుల్ రోడ్డు వెంకటేశ్వర కాలనీ పూర్తిగా వరద నీటితో జలమయమైంది. ఇళ్లల్లోకి వరద నీరు ప్రవహించింది. కాలనీవాసులు ఆందోళనకు గురై ఇబ్బందులు పడ్డారు . అధికారులకు ట్విట్టర్ ద్వారా కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి. ఆంజనేయులు, ఈ నాగేందర్ నాయక్ లు సహాయక బృందాలతో కాలనీకి వెళ్లి వరద నీటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. వరద నీటి నాలా పూడికతీత పనులు సక్రమంగా చేయకపోవడం వల్లే వరద నీరు తమ కాలనీలోకి వచ్చిందని కాలనీవాసులు ఆరోపించారు. వర్షం వచ్చిన ప్రతిసారి కాలనీలోకి వరద నీరు కాలనీలోకి వస్తుందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రతిసారి తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. వరద నీరు కాలనీకులోకి రాకుండా



శాశ్వత పరిష్కారం చేపట్టాలని వెంకటేశ్వర కాలనీ వాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాస్టర్లకు అండగా ఉంటా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







చర్లపల్లి, ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ): పాస్టర్లకు అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం చిన్న చెర్లపల్లి లోని నిరక్షణా ప్రార్థన మందిరంలో జరిగిన చర్లపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ 8వ వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రిస్మస్ కు తాను పాస్టర్లకు తన సొంత నిధులతో బట్టలు కుట్టిస్తానని ఆయన తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం లో ఎవరికీ ఎంబిబిఎస్ సీటు సాధించిన ఐదు సంవత్సరాల ఫీజు తానే భరిస్తానని ఆయన పేర్కొన్నారు. తన దృష్టికి వచ్చిన పాస్టర్ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మహేష్ గౌడ్, సురేష్ బాల రాజు నయీం , లోక్ నాథ్ ,రవీందర్, వంశీ , ప్రభాకర్ ఫౌండర్, అధ్యక్షుడు పాల్ మరియు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల చెక్కులను ఆలయా నిర్వాహకులకు అందచేసిన పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ):బోనాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని న్యూ భరత్ నగర్ కాలనీ భూలక్ష్మి దేవాలయ నిర్వాహకులకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చెక్కును పంపిణీ చేశారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని గతంలో ఎన్నడూ కూడా బోనాలకు డబ్బులు రాని ఆలయాల వివరాలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయించారు.ఉప్పల్ లో సోమవారం పరమేశ్వర్ రెడ్డి ఆలయా నిర్వాహకులకు చెక్కును అంద చేశారు. కార్యక్రమంలో వేముల దుర్గ రెడ్డి ,హరి శంకర్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,వెంకటేష్ ,బ్రహ్మా చారి ,ప్రేమ్ పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







కాప్రా , ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ): డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లోని పల్లె దవాఖాన ని డి ఎం హెచ్ ఓ రఘు నాథ్ స్వామి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి తమ సమస్యలను ఆశా వర్కర్లు తెలియజేయడం జరిగింది.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ రాణి , డాక్టర్ రమాదేవి, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ,కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బేతాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో సర్ మౌంట్ స్కూల్ డైరెక్టర్ శ్రావ్య రెడ్డి జన్మదిన వేడుకలు






ఉప్పల్, ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ గణేష్ నగర్ సర్ మౌంట్ స్కూల్ డైరెక్టర్ శ్రావ్య రెడ్డి తన జన్మదిన వేడుకలను సోమవారం శ్రీకృష్ణ వృద్ధాఆశ్రమం లో జరుపుకున్నారు. వృద్ధులకు ఒక్కరోజు అయిన సేవ చేసే భాగ్యం తనకి లభించినందుకు ఎంతో సంతోషంగా ఉందని మధ్యాహ్న భోజన అందించి,వారి ఆరోగ్య విషయాలను శ్రావ్య రెడ్డి తెలుసుకున్నారు. ఇంకా ముందు ఇలాంటి సేవ కార్యక్రమాలలో పాల్గొంటానని అన్నారు.

# ఉప్పల్ నల్లచెరువును కబ్జాల నుంచి కాపాడండి :హైడ్రా కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, ఆగస్టు 12( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్‌లోని నల్లచెరువు మూడు వైపులా కబ్జాకు గురయిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని నల్లచెరువును కాపాడాలని కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పరమేశ్వర్‌రెడ్డి సోమవారం కలిసి ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలపై వినతిపత్రం అందచేశారు. చెరువు పరిరక్షణకు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. నల్లచెరువును పూర్తి స్థాయిలో ఏనాడు ప్రభుత్వ సంస్థలు సర్వే చేయలేదన్నారు. ఒకప్పుడు సుమారు 100 ఎకరాలకు పైగా ఉన్న నల్లచెరువు నేడే సగానికి పైగా కబ్జాకు గురయిందన్నారు. ఈ నల్లచెరువు ఉప్పల్, మేడిపల్లి మండలాల పరిధిలో ఉందన్నారు. రెండు మండలాల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువు కబ్జాకు గురవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో చెరువు అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చెరువులో సరిహద్దులను నిర్ధారణ చేయకుండానే చెరువు మధ్యలో నుంచి కట్ట నిర్మాణం చేశారన్నారు. ఇదే అదునుగా గత ప్రభుత్వంలోనే కొందరి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దల అండతో కొందరు బీఆర్ఎస్ నాయకులు చెరువును కబ్జా చేసి నిర్మాణాలను చేపట్టారన్నారు. నల్లచెరువు పరిరక్షణకై త్వ–రలోనే ఉప్పల్‌కు రానున్నట్టుగా కమిషనర్ తెలిపారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**విద్య ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు బీజేపీ యత్నం**
**స్ఫూర్తిప్రదాతలను పాఠ్యాంశాల నుండి తొలగించడం దారుణం**
**నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలే శరణ్యం**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శశి కుమార్**

గూడూరు, వాస్తవ తెలంగాణ :దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శశి కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరులోని ఎస్కేఆర్ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి. శశి కుమార్ మాట్లాడుతూ సూర్యుడు అస్తమించని బ్రిటీష్ పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి ఇంగ్లీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అన్నారు. స్వాతంత్రమే జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న కాలంలో, పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందన్నారు. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్, స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై చోటుచేసుకుంటున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా యువతులకు అండగా ఉండేందుకు ఏఐఎస్ఎఫ్ పోరాట మార్గాన్ని ఎంచుకుందన్నారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 వసంతాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విద్యను వ్యాపారంగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను ఎలా పట్టుకోవాలో తెలియని వారు, ఆర్ఎస్ఎస్ కార్యాలయాలపై జాతీయ



జెండాను ఎగురవేయని వారు నేడు జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఏఐఎస్ఎఫ్ సంఘ నాయకులేనన్నారు. 85 శాతం రిజర్వేషన్ల ప్రకారం కన్వీనర్ కోటాలో సీట్లు ఇవ్వాలని మిగిలిన 15 శాతాన్ని క్రీడా రంగానికి, పోలీస్ అమరవీరుల విద్యార్థులకు, ఎన్ సీసీకి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. దేశానికి స్ఫూర్తిదాయకులైన పూలే, భగత్ సింగ్, అంబేద్కర్, పెరియార్ నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించడం దారుణమన్నారు. బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం, ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు ప్రమోద్, ప్రణయ్, సుమంత్, ముకేష్, మహిళా నాయకురాలు హారిక, రెడ్డమ్మ, జ్యోష్ణ, లీలావతి, నందిని తదితరులు పాల్గొన్నారు.

# భరతమాత బిడ్డలుగా దేశబక్తి చాటాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయ పౌరుడిది బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధిరాజు: భరతమాత బిడ్డలుగా దేశబక్తి చాటాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయ పౌరుడి మీద ఉందన్నారు బిజేపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి. పెద్దలు భారత ప్రధాని పిలుపు మేరకు బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ మరియు అంబేద్కర్ విగ్రహాలని శుభ్రం చేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ,దేశం మనకేమి ఇచ్చింది అని కాకుండా, దేశానికి మనం ఎం చెసామనే నినాదంతో భారతపౌరులు ముందుకెల్లాలని అన్నారు. హక్కుల కోసం పోరాడడమే మన భాధ్యత కాదని, దేశాన్ని కాపాడుకోవడం కూడా మన భాధ్యతనేనని అన్నారు. దేశంకోసం,ధర్మంకోసం పనిచేస్తూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుని భారతీయ జనతా పార్టీ శిరసావహిస్తున్నదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రతీఒక్కరూ మన వంతు భాధ్యతగా స్వాతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ఒక్కరి ఇంటీపైన జాతీయ జెండాని ఆవిష్కరించాలని కోరారు. ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎన్.టి.పీ.సి ,ఆర్.ఎఫ్.సి.ల్,సింగరేణి కంపెనీల యాజమాన్యం కార్మికులకి జాతీయ జెండాలని అందించి కార్మికులలో, కార్మిక కుటుంబాలలో జాతీయతాభావం పెంపొందించేవిధంగా కంపెనీల యాజమాన్యం ముందుకు రావాలని కోరారు. దేశభక్తిని చాటే ఈ మహోత్తర కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, గాండ్ల ధర్మపురి, కాసిపేట శివాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్,గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్,గొపగాని నవీన్ గౌడ్ నాయకులు పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనారాయణ,బూడిద రమేష్,అందె రాజ్ కుమార్,పంగ రవి,తడగొండ నరసయ్య,మచ్చ విశ్వాస్,తోట కుమారస్వామి, బాసబోయిన వాసు,భాస్కర్,దాసరి ఉషాల్,గుండబోయిన సతీష్,మామిడి వీరేశం,అజయ్ గంధం, బియ్యాల మహేందర్,బలరాం,కుమ్మరి తిరుపతి, రాకేశ్,మెరుగు శ్రీనివాస్, బరుపటి నారాయణ,పెండ్యాల రఘు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 72 ఫిర్యాదులు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 72 మంది తమ సమస్యలను విన్నవించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. సమస్యలను ప్రజావాణిలో ఒక్కసారి లేఖ రెండు మూడు సార్లు కూడా ఇస్తున్నారని వారి యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నెల్లూరు క్రాంతి



తెలిపారు. ప్రజలను పదేపదే కలెక్టర్ ఆఫీస్ కు రప్పించుకోవడం మంచిది కాదని ఆమె తెలిపారు సంబంధిత అధికారులు వెంటనే ఆ యొక్క ఫిర్యాదులను పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

# విద్యా భారతి హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట విద్యా భారతి హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల అవగాహన సదస్సు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినియోగదారుల జడ్జ్ విజయరామరాజు మరియు డి సి ఐ సి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ,పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులు ఏదైనా వస్తువులు కొంటున్నప్పుడు దాని పైన ఉన్న ఎమ్మార్పీ రేట్లు మరియు తయారు చేయబడిన తేదీని సంవత్సరమును, అదేవిధంగా ఎక్స్పైర్ డేటును సంవత్సరంను తప్పకుండా చూసి కొన వలసిందిగా సూచించారు. విద్యార్థిని విద్యార్థులు స్కూల్లోనే వినియోగదారుల సమూహమును ఏర్పరచుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో స్కూల్ ప్రధాన చార్యులు సురేందర్ మరియు స్కూల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ శ్రీనివాస్, అనురాధ, ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాదేవుని వార్షికోత్సవంలో పాల్గొన్న యువనేత సాగర్ షేట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం మండల పిప్రి గ్రామంలో మహాదేవు లింగం యొక్క వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని మహాదేవుని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు పటేల్, సుభాష్ పటేల్,రాజు నాయక్,రామన్న పటేల్, అశోక్ పటేల్, గంగ్ శెట్టి పటేల్, రమేష్,జ్ఞాన్ రెడ్డి, సంగమేష్ పటేల్, సురేష్ షెట్, భూపాల్,సురేష్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు

# నా జీవితకాలం డాక్టర్ రవికాంత్ కు రుణపడి ఉంటాను

**ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్సం :గారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు సోమవారం ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం తనకు ఎలాంటి అనారోగ్యంతో ఏ చిన్న సమస్యా వచ్చిన ఆసుపత్రికి వెళ్తాను ఈరోజు నాకున్న చిన్న ఆరోగ్య సమస్యకు విజయవాడ వచ్చాను నా ప్రాణం దాత రవికాంత్ సార్ గారు హుటాహుటి హాస్పిటల్ వచ్చి నన్ను అన్ని పరీక్షలు చేయడం జరిగినది ఎలాంటి భయం లేదని మీరు ఆరోగ్యంగా ఉన్నారని మీరు భయపడవలసిన అవసరం లేదని సార్ ధైర్యం చెప్పడం జరిగినది ప్రతి ఖర్చు కూడా హాస్పిటల్ వారి ఇప్పటివరకు పది సంవత్సరాలు నుంచి.డాక్టర్ రవి కాంత్ భరించడం జరుగుతుంది నా ప్రాణం ఉన్నంతవరకు రుణపడి ఉంటానని వేడుకుంటున్నాను. అన్ని మందులు. ఇవ్వడం జరిగినది. అనంతరం డాక్టర్ రవికాంత్,మేనేజర్ రాజేష్,మేనేజర్



శివకుమార్ హాస్పిటల్ ఉద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ నా ప్రాణం ఉన్నంత వరకు డాక్టర్ రవికాంత్ వారికి రుణపడి ఉంటాను అని అలాగే నా ప్రాణం కాపాడినది ప్రతి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# భారత స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్



**ఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ వార్షికోత్సవం సందర్భంగా ముందుగా ఏఐఎస్ఎఫ్ జెండా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి లు మాట్లాడుతూ... స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మంనగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్బిబాసు,ప్రేమ్బినారాయణబిభార్గవ్ ల నాయకత్వాన ఆవిర్భవించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిసచేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కు అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవకిశోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం %ూ×ూఖీ% అని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య,కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూబిపోరాడుతాం - చదువుకైబిపోరాడుతాం అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్యబివ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత %ూఅంట% కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఇసాక్ అశోక్ ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి, కళాశాల విద్యార్థులు తదితరులు

# చెత్త తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి మున్సిపాలిటీలోని శుక్రవారం మార్కెట్ రోడ్డులో చెత్త తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. కొందరు వ్యాపారులు రోడ్డుపై చెత్త వేస్తున్నారు, రోడ్డుపై చెత్త వేస్తే జరిమాణాలు విడుస్తున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోయారు. అసలే వర్షాకాలం కాబట్టి ఈ యొక్క చత చదరం ఏ మూలన ఉన్న దోమలు వాలి ఆ యొక్క పరిధిలో ఉన్నటువంటి జనాలకు డెంగు మరియు మలేరియా వంటి జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి అప్పుడు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే చెత్తను ఏరోజుకారోజు తీసివేయాలని స్థానికులు మున్సిపల్ అధికారులకు



కోరారు. అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మాణిక్యం మాట్లాడుతూ, కార్మికులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వడం లేదని ప్రతిరోజు పనిచేసుకుంటున్న వారికి వేతనాలు నెలనెలా అందకపోవడం బాధాకరమని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఉంటే సమస్యలను పరిష్కరించకుంటే విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ధర్నాలో జిల్లా కార్యదర్శి యాదగిరి కార్మికులు పాల్గొన్నారు.



# సరైన వసతులు లేక ప్రైవేట్ బాటన పడుతున్న విద్యార్థులు ఒకటొచ్చిన రెండు వచ్చిన ఇంటి బాట పట్టాల్సిందే



చోట కుర్,వాస్తవ తెలంగాణ,ప్రతినిధి కృష్ణ కాంత్: సంగారెడ్డి జిల్లా చోట కుర్ మండల పరిధిలోని తాఢ్ దాన్ పల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్లు మూత్ర శాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత ప్రభుత్వంలో కూడా ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని విద్యార్థులు వాపోయారు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ, ఆందోల్ అప్పటిఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్కూల్లో సందర్శించిన మా అవస్థలు తీరలేదని విద్యార్థులు అన్నారు ఇప్పటికైనా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆందోల్ ఎమ్మెల్యే వైద్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ వసతులు కల్పించాలని కోరారు గత ఎడాది 40 మంది విద్యార్థులు ఉండగా ఇప్పుడు 30 కి చేరిందని సరైన వసతులు లేక ఇబ్బంది ప్రైవేట్ స్కూళ్లలో చేరంతున్నారని విద్యార్థులు వాపోయారు ఇప్పటికైనా సరైన వసతులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# తల్లి సమాధికి నివాళులు అర్పించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారి వ్యవసాయ క్షేత్రంలో కి. షే చంద్రమ్మ శివరావు షేట్కార్ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఉమాదేవి దంపతులు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ మాలదేవి దంపతులు,విజయ్ కుమార్ షేట్కార్,మాజీ జడ్పీటీసీ సంగీత జిత్తు షేట్కార్ దంపతులు, ప్రభావతి షేట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్,యువ నేత సాగర్ షేట్కార్ కుటుంబ సభ్యులు సమాధికి పులు వేసి నివాళులు అర్పించారు



# అంధత్వ నిర్మూలనలో కృషి చేసినందుకు డాక్టరేట్




వాస్తవ తెలంగాణ ప్రతినిధి మేడిపల్లి :చేసినందుకు రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన తవుటం ఉమామహేశ్వర కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వివరాల ప్రకారం.. ఆటమర్ ఇంటర్నేష నల్ థియలాజికల్ యూనివర్సిటీ (ఏఐ టీయూ), మనం పౌండేషన్ ఆదివారం హైదరాబాద్ సిటీ కల్చరల్ సెంటర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు డాక్టరేట్ను ప్రదానం చేశారు. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబి రాలు నిర్వహించి వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి అంధత్వ నిర్మూలనకు కృషి చేసినందుకు ఈ గౌరవం దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ కనీస బాధ్యతగా గుర్తించి మెరుగైన సమ సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

# అంతరాష్ట్ర డ్రగ్స్ సరఫరా ముఠాను అదుపులోకి తీసుకున్న రాచకొండ పోలీసులు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ఆం :ధ్ర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుండి అక్రమంగా హసిస్ అయిల్ ను సరఫరా చేస్తున్న ఇద్దరు సభ్యులను



(కజిన్స్) అరెస్ట్ చేసిన పోలీసులు. పోలీసులకు అందిన విశాసనీయ




సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వంచుర్బ కొండబాబు, వంచుర్బ బాలకృష్ణ ఈ ఇద్దరు కలిసి ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతం మరియు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి నిషేధిత హాశిష్ ఆయిల్ ను హైదరాబాద్ మీదుగా బెంగుళూర్ కు తరలిస్తుండగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ.ఆర్.ఆర్




సమీపంలో వీరిద్దరిని ఎల్బీనగర్ ఎస్ఓటి మరియు హయత్ నగర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుల వద్ద నుండి 13. 5 కిలో గ్రాముల హాసిస్ ఆయిల్, రెండు మొబైల్ ఫోన్లు, రెండు వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్లో దీని విలువ ఒక కోటి 8 లక్షల రూపాయల వరకు ఉంటుందని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సమావేశంలో తెలియజేశారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ జవహర్ నగర్జ :వహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ జోహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ నిధులనుండి 5లక్షలమంజూరు చేసినారు. 25 డివిజన్ కార్పొరేటర్ జమాల పూర్ నవీన్ కుమార్ ఆహ్వానం మేరకు మేయర్ శాంతి కోటేష్ గౌడ్ వచ్చి డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వేణు, లలిత యాదవ్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి బస్తీ నాయకులు జ్యోతి,చంద్రకళ సుబద్ర సుమిత్ర కల,రాజు శ్రీనివాస్ కృష్ణా మల్లయ్య ,పుల్లయ్య ,వెంకటేష్ హనుమంత్ .పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మేయిర్, కార్పొరేటర్లు నాయకులకు శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసిన నవీన్ కుమార్..

# హరిపూర్ గ్రామంలో సంబరాలు



**-నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన సందర్భంగా, సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

ఆర్మూర్,ఆగస్టు12 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్ : ఆర్మూర్ మండలంలోని చేపూర్ కు అమ్లెట్ గ్రామమైన హరిపూర్ ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ ఆదివారం గెజిట్ విడుదల చేసినందుకు హరిపూర్ గ్రామంలోని సంబరాలు అంబరాన్ని అంటాయి. మా50 ఏళ్ల కల ఇప్పుడు నెరవేరిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు మా కోరిక మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మా గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వ పెద్దలకు అధికారులకు ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డికి ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళసంఘ అధ్యక్షురాలు అనిత ఉపాధ్యక్షురాలు లాస్య కవిత. తిరుమల.లత.విడిసి అధ్యక్షుడు సుంకపాక రవి. కార్యదర్శి పోష గౌడ్. కోశాధికారి జోరిగే నవీన్. విడిసి సభ్యులు కుమ్మరి సత్తయ్య. దామోదర్.ఎల్లయ్య.శ్రీకాంత్. గ్రామస్తులు మాజీ విడిసి అధ్యక్షుడు రాజా గౌడ్. రామ్సన్. గంగాధర్. ధర్మయ్య. రమేష్. సాయ గౌడ్.మాజీ ఎంపీటీసీ బాల నరసయ్య.ఆది శ్రీను. టి యు డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంగనాథన్ జయంతి వేడుకలు



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట :డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా రామన్నపేటలో గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్ ఖానం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాననిలయాలని, అటువంటి గ్రంథాలయాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని విజ్ఞానవంతులు కావలసిన అవసరం ఉందని అన్నారు. ఎందరో మహాత్ములు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని గొప్పవారుగా రాణించారని అన్నారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ గ్రంథాలయాలకు కీర్తిని తీసుకొచ్చిన డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని, అదే విధంగా గ్రంథాలయాలు విద్యార్థులు ఉన్నత వ్యక్తులుగా రాణించడానికి, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి, పోటీ పరీక్షల్లో విజేతలుగా రాణించడానికి ఎంతో తోడుపడతాయని అన్నారు. గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ రాచమల్ల శ్రీను ఎస్ ఆర్ రంగనాథన్ జీవిత విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ చినబాబు, డాక్టర్ సునీత, అనిత ,డాక్టర్ కిషన్, రవీందర్, బ్రహ్మం , బసవయ్య తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు మరో షాక్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నల్లగొండ జిల్లా నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం 20 మంది కౌన్సలర్లు ఉండగా అవిశ్వాస తీర్మాన సమావేశానికి 16 మంది సభ్యులు హాజరయ్యారు. సమావేశానికి హాజరైన 16 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు.



# అనారోగ్యం పాలైన బాల రాజు కు బాల్య మిత్రుల చేయూత



భువనగిరి/ ఘట్కేసర్ వాస్తవ తెలంగాణ న్యూస్: ఇటీవల పెరాలసిస్ తో అనారోగ్యం పాలై మంచాన పడి నడవలేని దీనస్థితిలో ఉన్న గూడూరు కు చెందిన అంకర్ల బాలరాజుకు తోటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు అంకర్ల బాలరాజు కు బాల్యమిత్రులు. కలర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ లోని మిత్రుల విరాళాలు ద్వారా సేకరించి ₹ 20000/- రూపాయల నగదు, మరియు ఒకరు నెలకు సరిపోయే బియ్యము, కిరాణ వస-ువులను బాలరాజ్ ఇంటికి వెళ్లి కలర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మిత్రులు అందజేశారు. విరాళాలు అందజేసిన మిత్రులకు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ మంద స్వామి దాస్ గుజ్జ శ్రీనివాస్, సాదునేని శ్రీనివాస్, నిలం పురుషోత్తం వెంకటేష్, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం





వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు మల్కాజిగిరి పోలీసులు ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో ఈరోజు మల్కాజిగిరి చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు, స్థానికులకు డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లకు ప్రతి ఒక్కరూ తమ ఆటోలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచిస్తూ ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యతను కులంకుషంగా వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే తెలియని మొబైల్ యాప్స్ ను ఇన్స్టాల్ చేసుకోవద్దని అలాగే గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయొద్దని, లోన్ యాప్స్ మోసాలకు బలి కావద్దని తెలియజేశారు.

# తనికెళ్ళ భరణికి సన్మానం చేసిన నవనాథ పురం ప్రెస్ క్లబ్ సభ్యులు

**-యశస్విని సాహితీ సమితి ఆధ్వర్యంలో గ్రంథత్రయావిష్కరణ.**

ఆర్మూర్ , ఆగస్టు 13, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి. శ్రావణ్ :ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ ఏసీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం రోజు యశస్విని సాహితీ సమితి ఆర్మూర్ వారి ఆధ్వర్యంలో గ్రంథ త్రయావిష్కరణ మహోత్సవము నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విశ్వవిఖ్యాత నటులు దర్శకులు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ తనికెళ్ళ భరణి, సభాధ్యక్షులు పూర్వ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి పాల్గొన్నారు. ఈ అంకిత ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ యశస్విని ప్రపంచ పద్య కవిత విపంచి బాసర జ్ఞానసరస్వతి చరణారవిందములకు, తిరుపతి వెంకట కవుల నానారాజా సందర్శనం సాహిత్యం డాక్టర్ ఆయాచితం నటేశ్వర శర్మ కి సంస్కృత ఆంధ్ర విద్యుత్ కవి అష్టావధాని, రమణీయ పద్య ప్రకాశం సాహితీ సాంస్కృతిక బంధు డాక్టర్ కేవీ రమణాచారి కి విశ్రాంత ఐఏఎస్ కు అంకితం చేశారు. ఈ సందర్భంగా యశస్విని పురస్కారాలు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమస్య పృచ్ఛిక చక్రవర్తి కంది శంకరయ్య, పరమార్థ కవి డాక్టర్ వెలుదండ సత్యనారాయణ, ప్రాచార్యులు సదాశివపేట డాక్టర్ తాడేపల్లి పతంజలి, సమీక్ష సామ్రాగ్ని మంచినీళ్ల సరస్వతి రామ శర్మ, లకు శ్రీ యశస్విని పురస్కార పదం జరిగింది. అనంతరం స్వర్ణ



కంకణ పురస్కార ప్రధానం పద్య కోసమే పద్య కానకళాతపస్వి సాహితీరత్నం కవిత శ్రీ అష్టావధాని డాక్టర్ భాస్కర్ ఓం ప్రకాష్ శర్మకు చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా గ్రంథ త్రయావిష్కరణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం విశిష్టత అతిదికి ఘనంగా శాలువా పూలమాలలతో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోష్కరి ఓం ప్రకాష్ శర్మ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి తనికెళ్ల భరణి కి ప్రత్యేక ధన్యవాదాలు, స్వర్ణ కంకణా బహుకరణ చేసినందుకు సాహితి అకాడమీకి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలం పరిధిలో బీబీపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఫుడ్ పాయిజన్ లేదా వాటర్ కలుషితం జరిగింది. మధ్యాహ్నం కలుషిత ఆహారం తినడంతో సూపర్ 24 మంది విద్యార్థులు వరకు అస్వస్థత గురైన విద్యార్థులకు నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం స్థానిక సూపరింటెండెంట్ జి రమేష్ మరియు వారి బృందం తో కలిసి విద్యార్థులకు చికిత్స చేయడం జరిగింది అని స్థానిక సూపరింటెండెంట్ జి రమేష్ పేర్కొన్నారు.అనంతరం వారికి తగిన చికిత్స తో పాటు విద్యార్థులకు సంబంధించిన చికిత్స చేయడం తో వారికి సూపర్ 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచడం జరిగింది అని సూపరింటెండెంట్ జి రమేష్ పేర్కొన్నారు.అనంతరం సూపరింటెండెంట్ జి రమేష్ మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలు ఆరోగ్యంతో ఉన్నారని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం పెట్టినవాళ్లపై కఠిన చర్యలు

# దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్



**విద్య ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు బీజేపీ యత్నం**
**స్ఫూర్తిప్రదాతలను పాఠ్యాంశాల నుండి తొలగించడం దారుణం**
**నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలే శరణ్యం**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శశి కుమార్**

గూడూరు, వాస్తవ తెలంగాణ :దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శశి కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరులోని ఎస్కేఆర్ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి. శశి కుమార్ మాట్లాడుతూ సూర్యుడు అస్తమించని బ్రిటీష్ పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి ఇంగ్లీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అన్నారు. స్వాతంత్రమే జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న కాలంలో, పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందన్నారు. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్, స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై చోటుచేసుకుంటున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా యువతులకు అండగా ఉండేందుకు ఏఐఎస్ఎఫ్ పోరాట మార్గాన్ని ఎంచుకుందన్నారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 వసంతాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విద్యను వ్యాపారంగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను ఎలా పట్టుకోవాలో తెలియని వారు, ఆర్ఎస్ఎస్ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేయని వారు నేడు జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఏఐఎస్ఎఫ్ సంఘ నాయకులేనన్నారు. 85 శాతం రిజర్వేషన్ల ప్రకారం కన్వీనర్ కోటాలో సీట్లు ఇవ్వాలని మిగిలిన 15 శాతాన్ని క్రీడా రంగానికి, పోలీస్ అమరవీరుల విద్యార్థులకు, ఎన్ సీసీకి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. దేశానికి స్ఫూర్తిదాయకులైన పూలే, భగత్ సింగ్, అంబేద్కర్, పెరియార్ నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించడం దారుణమన్నారు. బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం, ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు ప్రమోద్, ప్రణయ్, సుమంత్, ముఖేష్, మహిళా నాయకురాలు హారిక, రెడ్డమ్మ, జోష్న, లీలావతి, నందిని తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలకు అక్రిడేషన్ల విషయంలో హైకోర్టు తీసుకున్న నిర్ణయం హర్షనీయం గడ్డం అంజి



వాస్తవ తెలంగాణ కోదాడ: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని మీడియా మిత్రుల సమావేశంలో గడ్డం అంజి మాట్లాడుతూ పెద్ద పత్రికలు పెద్ద మీడియాతో పాటు చిన్న పత్రికలను గుర్తించకుండా 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం జీవో 239 ప్రకారంగా ఏబిసిడి వర్గీకరణ ప్రకారంగా కొనసాగించడం అనేది సరైన విధానం కాదని హైకోర్టు ఇచ్చిన అన్ని పత్రికలను సమానంగా గుర్తించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుకు గడ్డం అంజి వ్యక్తం చేశారు. అసలే జర్నలిస్టులు ఎలాంటి వేతనాలు రాబడి లేకుండా ప్రజలకు ప్రభుత్వాలకు ఉచిత సేవ చేస్తున్న నేపథ్యాన్ని యాదగిరి గుర్తు చేశారు. చిన్న మీడియా పెద్ద మీడియా అని తేడా లేకుండా అన్ని పత్రికల ద్వారా సేవలు పొందుతున్న ప్రభుత్వాలు కొంతమందికి మాత్రమే కొమ్ము కాయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటి నిర్ణయం తీసుకున్న హైకోర్టు నిర్ణయాన్ని గౌరవించి అన్ని పత్రికలకు అన్ని మీడియాలకు సమాన విలువలను ఇచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనస్సాక్షి శ్రీనివాస్... ఆర్టిఐ నిఘ పేపర్ నెమ్మది వెంకటేశ్వర్లు... మీడియా టుడే పేపర్ వీరబాబు... సూర్య ఛానల్ శ్రీనివాస్... తెలంగాణ టైమ్స్ శ్రీకాంత్. పవన్ కుమార్. పయనించే సూర్యుడు దినపత్రిక. 999, రిపోర్టర్ యాదవుల సైదులు, జనం న్యూస్ రిపోర్టర్ కందిబండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం అనే పదాన్ని దేవుడి విషయంలో మాత్రమే వాడాలి



## త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం

కోదాడ, వాస్తవ తెలంగాణ:ధర్మం అనే పదాన్ని దేవుడి విషయంలో మాత్రమే వాడాలని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యులు పేర్కొన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో బస్టాండ్ వెనుక ఏ వి ఎన్ అపార్టుమెంట్ ఏరియాలో ఇంటింటికి తిరిగి త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యులు మాట్లాడుతూ ధర్మం అనే పదాన్ని మనం అనేక ప్రపంచ విషయాల్లో ఉపయోగిస్తుంటాం. డబ్బులు అప్పు ఇచ్చే సమయంలో ధర్మ వడ్డీ అని పేర్కొనడం, భార్యను పోషించడం భర్త ధర్మం అని అనడం, వ్యాపార భాగస్వామికి రావల్సిన డబ్బులు ఇవ్వడం వ్యాపార ధర్మం అని అంటుండడం ఇలా పలు సందర్భాల్లో ధర్మం అనే పదాన్ని వాడుతుంటాం. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ధర్మం అనే పదాన్ని దేవుడి విషయంలో మాత్రమే వాడాలి అని పేర్కొన్నారు. ధర్మం గురించి త్రైత సిద్ధాంత గ్రంథాల్లో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు సందర్భానుసారం వివరించడం జరిగింది. ధర్మం అంటే ఒక పదార్థానికి ఉండే సహజ లక్షణం అని అర్థం. చింతపండుకు పులుపు ధర్మం అని చెప్పవచ్చు. ధర్మం ద్వారా పదార్థాన్ని గుర్తించవచ్చు. మానవుడి యొక్క ధర్మం దేవుడి గురించి తెలుసుకొని, దేవుడిలోకి ఐక్యం అయ్యే విధంగా నడుచుకోవడం స్వధర్మం అని చెప్పవచ్చు. జీవుడు స్వధర్మ ఆచరణ చేయకపోతే పరధర్మంలో ఉన్నట్లు భావించాలి. పరధర్మంలో ఉండడం వల్ల కర్మల కారణంగా మళ్లీ జన్మలే వస్తాయని అర్థం. ధర్మం గురించి పూర్తిగా అర్థం చేసుకోవాలంటే శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్ ఆన్ తదితర శతాధిక గ్రంథాలను చదవాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ప్రబోధ సేవా సమితి కోదాడ పట్టణ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు ముత్తవరపు శైలజ, ఉల్లి అరుణ, జాస్తి శివరామకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలోని శ్రీ పరివార సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో సోమవారం ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దేవేందర్ రాజు సహకారంతో ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.



# విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలోని శ్రీ పరివార సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో సోమవారం ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దేవేందర్ రాజు సహకారంతో ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్.!




రామన్నపేట, వాస్తవ తెలంగాణ:జిల్లా పరిషత్ విశ్రాంతి భవనంలో పేదలకువరం సీఎంఆర్ఎఫ్ అని జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ లు అన్నారు.అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న 9 మంది లబ్ధిదారులకు రెండు2 లక్షల 74 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సోమవారం స్థానిక రహదారి బంగ్లాలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్లవెంకటేశం, ఎం డి నాసర్, మొహమ్మద్ అక్రమ్, సాల్వేర్ లింగం మోటె రమేష్, గోదాసు శీను, అజార్, సాయి, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్సం :గారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల అధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. యువత ఎటువంటి స్వార్థానికి లోబడక తాను అనుకుంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలుగుతుందని, యువత కలిగిన దేశం త్వరితంగా ఆర్థిక అభివృద్ధిని సాధిస్తుందని, అయితే యువతరం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధనకు నిరంతరంగా పాటుపడినప్పుడే నూతన సమాజ నిర్మాణం ఏర్పడి భవిష్యత్తు తరాలకి ఆదర్శంగా ఉండగలుగుతున్నం తెలిపినారు. యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణము సాధ్యమవుతుందని తెలిపినారు. ప్రపంచంలో యువతను అధికంగా కలిగిన దేశాలలో భారత దేశము మొదటి వరుసలో ఉంటుందని, యువత తనను అనుకుంటే ఏదైనా సాధించగలదు కాబట్టి ప్రపంచ అభివృద్ధిలో ప్రస్తుత కాలంలో యువత పాత్ర ఎంతో ఉందని తెలిపినారు. ప్రపంచంలో అన్ని రకాల రుగ్మతలను నిర్మూలించుటకు యువత సహకారాన్ని అందించాలని తెలిపినారు .ఏ దేశమైనా తాను త్వరితంగా అభివృద్ధిని సాధించాలంటే ఆ దేశానికి మానవ వనరులు చాలా ప్రధానమైనవి అని మరి అట్టి మానవ పనులను పుష్కలంగా కలిగిన భారత దేశము ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే యువత పాత్ర ఎంతో అవసరమని తెలిపినారు. ప్రపంచ దేశాలలో భారతదేశం ఒకటిగా ఉండాలంటే అందులో తప్పనిసరిగా సరియైన లక్ష్యాలు, మానవ, నైతిక విలువలు కలిగిన యువత కావాలని, ఆ లక్ష్యాలను మీరు ఏర్పరచుకుంటే భవిష్యత్తు తరాలు మనదేనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపక బృందము డాక్టర్ జోష్న, డాక్టర్ మల్లిక, డాక్టర్ పి పద్మ, డాక్టర్ అనురాధ, డాక్టర్ సదయ్య కుమార్, డాక్టర్ సుమతి విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ పంచాక్షరి జప మహోత్సవం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం పసల్వాదిలోని నిర్వహణలో కమిటీ మండలంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో శివ పంచాక్షరి జప మహోత్సవం సోమవారం నిర్వహించారు. దారం సౌమ్య-సంజయ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో శివ పంచాక్షరి జపం మహోత్సవ కార్యక్రమం జరిగినది. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు వేదిక పర్యవేక్షణలో పూజ కార్యక్రమాలు జరిగాయి. ఫసల్వాది నుంచి కమిటీ వరకు స్పెషల్ బస్సులో భక్తులను అందర్నీ కంగటివరకు శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో శివ పంచాక్షరి జప మహోత్సవానికి తీసుకువెళ్లారు. అక్కడ జరిగిన శివపంచాక్షర జఫ్ఫా మహోత్సవంలో భక్తజనం మహాసముద్రం గా మారిందని సంజయ్ కుమార్ దంపతులు తెలిపారు. కమిటీ మండలంలోని సిద్దేశ్వర స్వామి ఆలయంలోకి చుట్టుపక్కల ఉన్నటువంటి భక్తులు వేలాది సంఖ్యలో వచ్చారని వారు తెలిపారు. జ్యోతిర్ వాసు విద్యాపీఠం వారు నిర్వహించిన మహోత్సవంలో శివనామ స్వరంతో మారం రోగిపోయాయి మండలం మొత్తం శివనామస్వరంగా మారింది.

# ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ కెమికల్ కంపెనీ వద్ద గ్రామ ప్రజలు ధర్నా



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్: మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ కెమికల్ కంపెనీ వద్ద గ్రామ ప్రజలు ధర్నా చేయడం జరిగింది. ఎందుకంటే ఇక్కడ ఈ కంపెనీ నిర్మిస్తే దాని నుండి వెలువడే కాలుష్యాల వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి పంట పొలాలు దెబ్బతింటాయని అలాగే పాడి పశువులు, గ్రామ ప్రజలు అనారోగ్యం పాలవుతారని రేపటి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఈ కంపెనీపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఈ పరిశ్రమను బంద్ చేయగలరని ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆ గ్రామంలోనే ప్రధానోపాధ్యాయులు, పదోన్నతి




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: ఆగస్టు 12 మెదక్ జిల్లా హవేలీ గణపురం మండలంలోని రాజపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న తిమ్మన్నగారి దత్తాత్రేయ శర్మ అదే గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పై బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు విద్యా విషయంలో నా వంతు కృషి చేశానని చదువు కోసం కష్టపడేలా విద్యార్థుల దృష్టి ఉండాలని కోరారు. ఇప్పటివరకు నాకు సహకరించిన తోటి ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత పాఠశాలలో కూడా బాగా పనిచేసి మంచి పేరు తెచ్చుకుంటారని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పరంకుశం తిరుపతి రంజిత గంగా రామలక్ష్మి మాజీ సర్పంచ్ సరిత సాయ గౌడ్ భూపాల్ గౌడ్ ధారా గౌడ్ గ్రామ ప్రముఖులు ఉన్నత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ప్రతి సోమవారం కార్యక్రమానికి వచ్చి సమస్యలకు పరిష్కారాలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు. 212 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ.**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి. చెప్పుకోవాలనీ సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు–10 ధరణి భూ సమస్యలు–63 పింఛన్లు కొరకు–35, రుణమాఫీ–16, ఉపాధి కోసం 05 ఇతర సమస్యలు–83 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో రేణుక ఎల్లమ్మ ఆలయం, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజున కౌన్సిలర్ గోపాలమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ప్రతి ఒక్కరు దైవారాధన కలిగి ఉండాలని ప్రవీణ్ రెడ్డి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు మనువాద పార్టీ బిజెపి కుట్ర ఎస్సీ రిజర్వేషన్ 30% పెంచాలి



మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి

వాస్తవ తెలంగాణ న్యూస్:మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ అధ్యక్షతన జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు మనువాద పార్టీ బిజెపి కుట్ర అని తెలిపారు దేశంలో ఎన్నో సమస్యలు ఉంటే సాధ్యం కాని వర్గీకరణ పై సుప్రీంకోర్టు సమయాన్ని వృధా చేశారని మండిపడ్డారు సుప్రీంకోర్టు కూడా రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నారు సుప్రీంకోర్టు బిజెపి జేబు సంస్థగా మారిందని అన్నారు దళితులను క్రిమిలేయర్ ద్వారా దెబ్బతీయాలని మునుముందు రిజర్వేషన్ రద్దు చేయాలని కుట్ర దాగి ఉంది అన్నారు సనాతన ధర్మం పేరుతో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను అణిచివేయాలని ప్రధానమంత్రి మోడీ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు షెడ్యూల్ కులాల రిజర్వేషన్ 15 నుండి 30 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు బిజెపి పార్టీని దేశవ్యాప్తంగా ఉద్యమం చేసి బొంద పెడదామన్నారు ఈ కార్యక్రమంలో పసుల రామ్మూర్తి జాతీయ అధ్యక్షులు. జూపాక సుధీర్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు సాయిలు. మాల మహానాడు సీనియర్ నాయకులు . సోగ్గాల కిష్టయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు నస్పూర్ నర్సింగ్. మాల మహానాడు సీనియర్ నాయకులు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి ఆరే దేవకరణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట భవిత. రాష్ట్ర కార్యదర్శి .మగ్గిడి దీపక్ జాతీయ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కంకణాల రమేష్ మాసు సుధాకర్ శ్రీనివాస్ దమ్మల నరేష్ సక్కి విజయ్ కుమార్ సక్కి చంద్ర శేఖర్ కురుమ నర్సయ్య సుతారి సుధాకర్ గోండు గోపుల లింగం సంగి రాజలింగం తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం. సంగారెడ్డి నియోజకవర్గం లోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సంగారెడ్డి లోని



క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన చెక్కులేనని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చెక్కులు ఏమీ లేవని ఆయన తెలిపారు. కాంగ్రెస్ వారు ఉట్టి మాటలు చెప్పడమే గాని చేసేది ఏమీ లేదని ఆయన కొనియాడారు. సంగారెడ్డి నియోజకవర్గ నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీలు కు సంబంధించిన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను సంగారెడ్డి శాసనసభలు చింత ప్రభాకర్ అందజేశారు. మొత్తం 163 మంది లబ్ధిదారులకు రూ. 54,61, 500 విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. సదాశివపేట పట్టణం 17 మంది లబ్ధిదారులకు రు.63, 5,500. సదాశివపేట మండలం 44 మంది లబ్ధిదారులకు రూ. 15,67,500. కొండాపూర్ మండలం 40 మంది లబ్ధిదారులకు రూ. 12 30000. కంది మండలం 15 మంది లబ్ధిదారులకు రూ. 56 2500. సంగారెడ్డి పట్టణం 21 మంది లబ్ధిదారులకు రూ. 70 1000. సంగారెడ్డి మండలం 15 మంది లబ్ధిదారులకు రూ. 41, 9500. ఇతర నియోజకవర్గ 11 మంది లబ్ధిదారులకు. 34 5500. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగినది 2018 ఎన్నికల్లో కేసీఆర్ గారు చింత ప్రభాకర్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించండి సంగారెడ్డి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తానని చెప్పారు. ఓడిన 2018 ఎన్నికల్లో చింత ప్రభాకర్ గారు ఓడిన చెప్పిన విధంగానే జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేశారని ఆయన తెలిపారు. పక్కా సంగారెడ్డి జిల్లాకు మెడికల్ కాలేజీ చింత ప్రభాకర్ గారి కోరిక మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మంజూరు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉండి మీరే కదా సంగారెడ్డి పొట్టణానికి డబ్బు యాడు సమస్య తీర్చండి అంటూ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్హారెడ్డి. టిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజు పాటిల్, సదస్సు పేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణయ్యే పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నరసింహులు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి విట్టల్ ఆంజనేయులు పట్టణ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

- సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజు
- బీడి సిగార్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాలమణి

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :బీడి




కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సిఐటియు మెదక్ జిల్లా కమిటీ మరియు బీడీ సింగర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజు, బీడి సిగార్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాలమణి లు మాట్లాడుతూ.. జిల్లాలో 38 వేల మంది మహిళలు బీడీలు కార్మికులు ఉన్నారు. బీడీలే జీవన ఉపాధిగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అనేకమంది బీడీలు చేస్తున్నప్పటికీ, వారికి ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బీడిలు చేసే వారికి జీవన భృతి రావడం లేదన్నారు. బీడీలు చేయని వారికి జీవన భృతి వస్తుందన్నారు. అలాగే రెండు రకాల పింఛన్లు రిటైర్మెంట్ అయిన పింఛన్ మరియు ఆసరా పింఛన్ ఈ రెండు రకాల పింఛన్లు వస్తున్నాయన్నారు. బీడిలు చేసే కార్మికులకు మాత్రం ఎలాంటి పెన్షన్ రావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే జిల్లాలో సర్వే చేసి బీడిలు చేసే వారికి మాత్రమే జీవనం భృతి అందే విధంగా చూడాలన్నారు. బీడిలు చేయని వారిని తొలగించాలన్నారు. బీడిలు చేసే కార్మికుల పిల్లలకు పది సంవత్సరాల నుండి ప్రభుత్వం స్కాలర్ షిప్స్ ఇవ్వడం లేదన్నారు. బీడీలు చేసే కార్మికులు ఉండడానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. జిల్లాలో కొంతమందికి 2014లో పిఎఫ్ సౌకర్యం ఉన్నప్పటికీ పిఎఫ్ మాత్రం రావడం లేదన్నారు. ఈ ఎస్ ఐ హాస్పటల్లో సరైన సౌకర్యాలు, మందులు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఎప్పుడు హాస్పిటల్ కు వెళ్లిన మందులు లేవు, డాక్టర్లు లేరని బీడీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డాక్టర్లు బ్రాంచి కారా%ంనాలకే వచ్చి బీడి కార్మికులకు వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ఎక్కువ శాతం మంది మహిళలు బీడీల పైనే ఆధారపడి బతుకుతున్నారు కాబట్టి వారిని ప్రభుత్వం ఇప్పటికైనా పట్టించుకోని వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలను చేపడతామన్నారు. అధికారులను ఎక్కడికక్కడ దిగ్బంధం చేస్తామన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, నాయకురాలు రాణి, శ్యామల, నర్సమ్మ, భాగ్య, మీనా, సుహాసిని, స్వరూప, స్వప్న, తదితరులు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో హర్-ఘర్ తిరంగ్ కార్యక్రమాలు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రంలోని చత్రపతి మహారాజ్ , డాక్టర్ అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ కూడలిలో భారతీయ జనతా పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో హర్-ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అంబేద్కర్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమమును సోమవారం నిర్వహించారు! తదానంతరం ఆ యొక్క మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి బుచ్చ గారి రా%శీ%రెడ్డి, ఉపాధ్యక్షులు ఐలేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సార సృజనలక్ష్మి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నం శెట్టి ఉదయ్ కుమార్, మండల యువ మోర్చా అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నర్సంపల్లి రాజిరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, మంబాపూర్ బూత్ అధ్యక్షులు ముత్యాలు గౌడ్,గుమ్మడిదల గ్రామం బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కానుకుంట భూత్ అధ్యక్షులు యాదగిరి కార్యకర్తలు , ఇంద్రసేనారెడ్డి గంగాధర్ గౌడ్ అనిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఉదయము సుడిగాలి పర్యటన.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చవాన్ ఉదయం ఏడు గంటల నుంచి పలు కాలనీలలో తిరిగారు. సంగారెడ్డి ప్రతి వార్డులో ఏ సమస్యలు ఉన్నాయని అనుమానంతో ఆయన సతాగా ప్రతి వార్డుకు తిరిగి ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది పని చేస్తున్నారా లేదా అనే పర్యవేక్షణ కూడా స్వయంగా తిరిగి తెలుసుకున్నారు. శాంతినగర్ సాయి నగర్ లో ఉన్నటువంటి ఇబ్బందులను తెలుసుకొని తొందరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీవాసులు అడిగినటువంటి నాళాలను వెంబడే పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీవాసులు ఇన్ని సంవత్సరాలైనా ఏ ఒక్క మున్సిపల్ కమిషనర్ మా ఏరియా రాలేదని తమరు వచ్చి మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు భూమయ్య పెట్రోల్ బంక్ నుండి సాయి నగర్ కాలనీ వరకు అలాగే నారాయణరెడ్డి కాలనీ వరకు రోడ్డు గుంతల మయంగా మారిందని ఆయనకు వివరించారు. రోడ్డు వెంబడి విద్యార్థులు అలాగే టూ వీలర్ గాని ఫోర్ వీలర్స్ గాని కాలనీవాసులు వెళుతుంటే వర్షం పడితే చిత్తడి చిత్తడిగా అవుతుందని కమిషనర్ తెలిపారు. ఆయన స్పందించి వెంటనే పరిష్కారానికి మార్గం చూపిస్తామని ఆయన తెలిపారు.

## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్.




వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి. మెదక్ జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు మెదక్ జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేటు కార్యాలయం వద్ద ఉన్నటువంటి బీడీ కార్మికులకు మరియు బాలురకు షీ టీమ్ అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మెదక్ షీ టీమ్ ఇంచార్జ్ ఏ.ఎస్సై రుక్సానా, మెదక్ జిల్లా షీ టీం కానిస్టేబుళ్లు విజయ్ మరియు ప్రమిలా అవగాహనా సదస్సుల ద్వారా బాలికలు మరియు మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, లైంగిక దాడులు , యాంటీ ర్యాగింగ్ , ఆత్మహత్యలు, సైబర్ క్రైమ్స్ , %ఙఖుటవ% అప్లికేషన్ మరియు బాలికల అక్రమ రవాణా పైన అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు . మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాల పై అవగాహన కల్పించారు. అదే విధంగా తెలంగాణా రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేకంగా మహిళ భద్రత కోసం ప్రతి సబ్ డివిజన్ పరిధిలో షీ టీమ్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా లోని షీ టీమ్స్ విభాగాలు మహిళలు మరియు విద్యార్థులకు రక్షణ కవచంగా నిలుస్తున్నాయని ఆపద సమయంలో విద్యార్థులకు రక్షణ కల్పించాలనే ప్రథమ ధ్యేయం తో షీ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఒకవేళ ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు గాని తెలిసిన వ్యక్తులు ఆకతాయి చేష్టలు చేస్తే పోలీస్ వారి దృష్టికి తీకురావాలని తెలిపారు. ఆపద సమయం లో డయల్ 100 , షీ టీమ్ మెదక్ జిల్లా వారి నెంబరుకు 8712657963 సంప్రదించాలని లేదా వ్వాట్సాప్ మెసేజ్ చేయాలి అని అన్నారు. మీ యొక్క వివరాలను గోప్యంగా ఉంచి మీరు సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో , బస్సు లలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే షీ టీమ్ వారి కి లేదా డైయల్ 100 ను సంప్రదించాలని తెలపడం జరిగింది. మహిళలు పలు జాగ్రతలు పాటించి ధైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితి లోను ఎవరికీ కూడా భయపడకుండా ఎవరికి లొంగకుడదని తెలిపారు. ఒకవేళ సైబర్ హరాస్మెంట్ కు గురైన సమయంలో సైబర్ క్రైమ్ కు లేదా తక్షణమే డయల్ 1930 లేదా డయల్ 100 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ నందు సంప్రదించాలని తెలిపారు. షీ టీమ్స్ ను సంప్రదించడానికి వాట్సప్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ మరియు క్యూఆర్ కోడ్ లను ఉపయోగించుకుని సేవలను పొందుకోవాలని తెలియచేయడం జరిగింది. ఈ అవగాహన సదస్సులలో మెదక్ జిల్లా షీ టీం సభ్యులు ఏ.ఎస్సై రుక్సానా కానిస్టేబుళ్లు విజయ్ , ప్రమిలా పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు

## కొత్తపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:తెలంగాణ తొలి దశ పోరాట వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాకయమని రజక సంఘం మండల అధ్యక్షులు మామిండ్ల వీరేష్ అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వీర వనిత విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల నాయకులు రాష్ట్ర రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొని వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిషలు తొలిదశ పోరాటం వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని = అన్నారు. గ్రామాలలో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ ఆమె విగ్రహం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ఎక్కడ తప్పు జరిగిన తనదైన శైలిలో స్పందించి సమస్యల పరిష్కార దిశగా పని ఈ చేయాలని తెలిపారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు మండల, రాష్ట్ర నాయకులు హాజరైనందుకు పేరుపేరునా ఉద్యమాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు కిష్టంగారి జీతయ్య, గణేష్, గ్రామ రజక సంఘం అధ్యక్షులు మామిండ్ల మురళి, ప్రధాన కార్యదర్శి మామిండ్ల పెద్దకృష్ణ, మామిండ్ల దుర్గేష్,రమేష్, నామ నాయకులు మాజీ సర్పంచ్ సూరారం సత్తయ్య, గ్రామ రజకులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త టి. భాస్కర్ గౌడ్ కు డాక్టరేట్

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు : సమాజంలో తనదైన శైలిలో తోటివారికి సహాయం అందించాలనే తపనతో వందల మందికి చేయూతనిచ్చిన తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ కు పాండిచ్చేరి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను అందుకున్నారు. ఇటివల యూనివర్సిటిలో నిర్వహించిన డాక్టరేట్ కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2 ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ యూనివర్సిటి డైరెక్టర్ గోపికన్న సురేష్ బాబు చేతుల మీదిగా ఈ అరుదైన గౌరవాన్ని పొందాడు. గత కొన్నెండ్ల నుండి పేదలకు నిత్యవసర వస్తువులు, దుస్తులు, పేద విద్యార్థులకు పుస్తకాలు, మీటర్నిటీ లతో పాటు పేదింటి ఆడపడుచులకు పుస్తెమట్టెలు, పెళ్లికి కావాల్సిన సరుకులను అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఈ అరుదైన



గౌరవం దక్కడం పట్ల తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో సేవ చేసేందుకు మరింత ముందుకు వెళ్తానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులువ్ భాస్కర్ గౌడ్ ను అభినందించారు.

## సామాజిక, కుటుంబ, మరియు నైతిక విలువలపై పోలీస్ ధూంధాం కళాబృందం అవగాహన కార్యక్రమం




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ధూంధాం కళాబృందం వారి సౌజన్యంతో జాతీయ సేవా పథకం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ ఆధ్వర్యంలో ఒక విశేష అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సురేందర్, జనార్ధన్ ముఖ్యంగా విద్యార్థులను సామాజిక, కుటుంబ, మరియు నైతిక విలువలపై చైతన్యపరిచారు మరియు నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమాజంలో మంచి పౌరులుగా ఎలా వ్యవహరించాలో దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. నాగరాజు గారు, విద్యార్థులతో మాట్లాడుతూ, సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావంతో వ్యవహరించడం అవసరమని, ఈ విలువలను ఆచరించడంలో విద్యార్థులు మరింత ప్రభావవంతంగా ముందుకు సాగాలని, మరియు తమ భవిష్యత్తును ఉన్నత స్థానాల్లో స్ఫూర్తిదాయకంగా నిర్మించుకోవాలని సూచించారు. విద్యార్థులు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, సమాజం లో సత్ప్రవర్తనను ప్రదర్శించడం ద్వారా మంచి పౌరులుగా ఎదగాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్ఏ. సింహారెడ్డి గారు, ఐ. క్యూ. ఏ. సి. కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమల్ రెడ్డి, కళాశాల సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ వామనమూర్తి, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజా గౌడ్, మరియు అధ్యాపకులు వినోద్ కుమార్, రాజు గారు పాల్గొని, విద్యార్థులను ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడానికి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై, వారు సమాజంలో మంచి మార్పులకు కారకులుగా ఎలా మారాలో తెలుసుకునే అవకాశాన్ని పొందారు.

## కూతురి మరణానికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించండి

**గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన**




**తేజస్విని మృతి నిరసనగా క్యాండిల్ ర్యాలీ**

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: మా కూతురి మరణానికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించండి తేజస్విని కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థుల క్యాండిల్ ర్యాలీ మద్దతు తెలిపిన స్థానిక నాయకులు తమ కూతురి మరణానికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తేజస్విని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన తేజస్విని అనే దళిత యువతిని.. అదే గ్రామానికి చెందిన శ్రీహరి అనే యువకుడు ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయమయి.. వేధించి ఆత్మహత్యకు కారణమైన యువకుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం సాయంత్రం సమయంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానిక విద్యార్థులు క్యాండిల్ ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి మాజీ వార్డు సభ్యులు యాదగిరి ఈ ర్యాలీలో పాల్గొని వారి కుటుంబానికి మద్దతు తెలిపారు. అనంతరం తేజస్విని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ ఆప్ ద్వారా తమ కూతురికి పరిచయమైన శ్రీహరి అనే యువకుడు.. నరకయాతన అనుభవించేలా చేశాడని వాపోయారు. ఆఖరికి తమ కూతురు తేజస్విని ఆత్మహత్యకు కారణమయ్యాడని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం శ్రీహరి అనే యువకుడిని.. అతని తల్లిని చట్టరీత్యా శిక్షించి కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎంతటి నిరసనకైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంఘాల నాయకులు విద్యార్థులు వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794